
www.siddipetpower.com

# సిద్దిపేట పవర్

తెలుగు దినపత్రిక

SIDDIPET POWER TELUGU DAILY

## మత్తు రహిత భారత్ గా నిర్మిద్దాం




**సిద్దిపేట పవర్, తెలంగాణ బ్యూరో:**

మహిళా శిశు సంక్షేమశాఖ, బాలల పరిరక్షణ విభాగం సిద్దిపేట జిల్లా ఆధ్వర్యంలో రూరల్ మండలంలోని రాఘవాపూర్ గ్రామంలో బుధవారం హైందవ సేన యూత్ ఆధ్వర్యంలో మత్తు రహిత సమాజం కోసం అవగాహన, ప్రతిజ్ఞ నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా సిద్దిపేట జిల్లా చైల్డ్ హెల్ప్ లైన్ ప్రతినిధి బాయికాడి లక్ష్మణ్ మాట్లాడుతూ... నేడు సమాజంలో మాదక ద్రవ్యాలు డ్రగ్స్ అత్యంత ప్రమాద కరంగా మారాయని, వీటి బారిన యువత పడడం ఆందోళన చెందాల్సిన విషయమన్నారు. సుమారుగా 30 శాతం యువత వీటి బారిన పడి నిర్వీర్యమైతున్నారని అన్నారు. మద్యపానం, పొగాకు, వైట్నర్, ట్యూబ్ సొల్యూషన్ ఇలాంటి రూపంలో సమాజం లోని అన్ని వర్గాల ప్రజలను పీడిస్తున్న సామాజిక సమస్య ఈ మారకద్రవ్యం అన్నారు. ఈ డ్రగ్స్ బారిన పడిన వాళ్ళు ఆరోగ్య సమస్యలు బుద్ధి మందగించడం, చూపు, వినికిడి, ఊపిరితిత్తులు కాలేయం క్యాన్సర్ బారిన పడడం మాణిక్ మానసిక సమస్యలు నియంత్రణ కోల్పోవడం లాంటి సమస్యలు ఎదురవుతున్నాయని, సమాజంలో హింస అశాంతి ఉగ్రవాదం పెరగడానికి అవకాశాలుగా మారుతున్నాయి అని తెలిపారు. చెడు అలవాట్లకు యువత దూరంగా ఉండాలని అన్నారు. నషా ముక్త భారత్ అనే సంకల్పము తీసుకొని యువత ముందుకు సాగాలన్నారు. కొన్ని విచ్ఛిన్నకర శక్తులు దేశాన్ని సమాజాన్ని చేయాలనే ధోరణి తో ఇలాంటి డ్రగ్స్ వాడుతున్నారు అన్నారు. యువత వారి యొక్క సంతోషాన్ని క్లబ్బుల్లో, పబ్బుల్లో గడపకుండా, దేశ అభివృద్ధిలో దేశ సేవలో సంతోషాన్ని వెతుక్కోవాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు.

సంపుటి: 01 | సంచిక: 152 | హైదరాబాద్ | గురువారం | 25-09-2025 | పేజీలు: 05 | ఎడిటర్ : తుక్కోజు గణేష్ బాబు

## బీజేపీ మోసం రాముడికి కూడా అర్థమైంది..

- కరీంనగర్ ప్రజలు మాత్రం..!
- కేటీఆర్ ఆధ్వర్యంలో బీఆర్ఎస్ పార్టీలో చేరికలు
- తెలంగాణ భవన్‌లో కేటీఆర్ మీడియా సమావేశం
- బీజేపీ మోసం దేవుడు రాముడికి కూడా అర్థమైంది

2



# వారాంతంలోగా స్థానిక నోటిఫికేషన్!

- హైకోర్టు గడువు ముంచుకొస్తుండటంతో సర్కారు నిర్ణయం
- అంతకుముందే బీసీలకు 42 శాతం రిజర్వేషన్ల కల్పనకు జీవో
- ముందు ఎస్ఈసీ షెడ్యూల్.. తర్వాత ఎన్నికల నోటిఫికేషన్
- రిజర్వేషన్ల ఖరారుకు అర్ధరాత్రి వరకు అధికారుల కసరత్తు
- సీల్డ్ కవర్లలో జిల్లా కలెక్టర్లకు నివేదికలు
- తొలుత ఎంపీటీసీ, జెడ్పీటీసీ రిజర్వేషన్లు ఖరారు చేయాలని సర్కారు ఆదేశాలు




2

## జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలో 100% బీజేపీ విజయం సాధిస్తుంది

- తెలంగాణలో బీజేపీ స్థిరంగా ఎదుగుతోంది
- జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలో 100% బీజేపీ గెలుస్తుంది
- కిషన్ రెడ్డి నేతృత్వంలో విజయం ఖాయం

2



## కాళ్లు కట్టేసి లారీలతో బాదడమేనా.. ప్రజాస్వామ్యమా..?

- నల్గొండలో గిరిజన యువకుడిపై పోలీసుల దమనకాండ
- కాంగ్రెస్ పాలనపై హరీశ్ రావు తీవ్ర విమర్శలు
- "యూరియా అడగడమే పాపమా?" – హరీశ్ ప్రశ్న
- పోలీసులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్



2

## వారిని నేను ఆహ్వానిస్తున్నా



2

- తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కవిత
- రాష్ట్ర సాధన కోసం అందరం కలిసి పని చేసి విజయం సాధించామన్న కవిత
- తదుపరి లక్ష్యం సామాజిక తెలంగాణ కోసం అందరం కలిసి సాగుదామని పిలుపు
- జాగృతిలో చేరే కొత్తవారికి కూడా సముచిత స్థానం కల్పిస్తామని హామీ

## బీసీ రిజర్వేషన్ల పై బీఆర్ఎస్ గరం.. గరం..




- బీసీ రిజర్వేషన్ల అంశంలో రేవంత్ ప్రభుత్వంపై బీఆర్ఎస్ తీవ్ర విమర్శలు
- కాంగ్రెస్ విశ్వాసఘాతం చేస్తోంది
- జీవో లేకుండానే కోర్టు కేసులు కాంగ్రెస్ కుట్ర

2




2

## ఓటర్ చోరీ ఉద్యమంలో నైతిక విజయం

- పాట్నా CWC సమావేశంలో మహేష్ కుమార్ ప్రసంగం
- ఓటర్ చోరీ ఉద్యమంలో నైతిక విజయం
- తెలంగాణ బీసీ రిజర్వేషన్లలో దేశానికి ఆదర్శం
- రాహుల్ గాంధీ నాయకత్వంలో ప్రజా పోరాటం మరియు మద్దతు

## హైడ్రాకు అదనంగా రూ.69 కోట్లు విడుదల

- జీహెచ్ఎంసీ నుంచి రూ.20 కోట్లు మ్యాచింగ్ గ్రాంట్స్
- పెండింగ్ వేతనాలకు ఊరట.. ఉద్యోగుల సంతోషం
- ఆధునిక పరికరాలతో విపత్తు నిర్వహణ మరింత బలోపేతం




2



## బీజేపీ మోసం రాముడికి కూడా అర్థమైంది..

- కరీంనగర్ ప్రజలు మాత్రం..!
- కేటీఆర్ ఆధ్వర్యంలో బీఆర్ఎస్ పార్టీలో చేరికలు
- తెలంగాణ భవన్‌లో కేటీఆర్ మీడియా సమావేశం
- బీజేపీ మోసం దేవుడు రాముడికి కూడా అర్థమైంది

**సిద్దిపేట పవర్, తెలంగాణ బ్యూరో:**

కరీంనగర్‌లో ఒక్క బడి తేలేదు అని, కనీసం గుడి కూడా తేలేదని.. అయినా కరీంనగర్ వాసులు బీజేపీకే ఓటు వేస్తున్నారని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ విమర్శించారు. బీజేపీ మోసం దేవుడు రాముడికి కూడా అర్థం అయిందని, అందుకే అయోధ్యలో బీజేపీని ఓడగొట్టారని ఎద్దేవా చేశారు. అవసరం లేకున్నా వేసిన జీఎస్టీని తీసేసి పండుగ చేసుకోండి అంటున్నారని కేటీఆర్ మండిపడ్డారు. ఈరోజు కేటీఆర్ ఆధ్వర్యంలో కరీంనగర్ జిల్లాకు చెందిన డాక్టర్ రోహిత్ రెడ్డి, గౌతమ్ రెడ్డిలు బీఆర్ఎస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా తెలంగాణ భవన్‌లో కేటీఆర్ మీడియాతో మాట్లాడారు.

'బీజేపీ ప్రభుత్వం అవసరం లేకున్నా వేసిన జీఎస్టీని తీసేసి పండుగ చేసుకోండి అంటున్నారు. ప్రధాని మోదీ చెప్పినట్లు పదిహేను లక్షలు ఏమయ్యాయి. దేవుని పేరు చెప్పి ఓట్లు వేసుకోవడం ఒక్కటే బీజేపీకి తెలుసు. దేవుని పేరు చెప్పారని కరీంనగర్‌లో కూడా బీజేపీని గెలుపించారు. ఎన్నికలు రాగానే ఆగమాగం అవుతున్నాం. కరీంనగర్‌లో ఒక్క బడి తేలేదు, కనీసం గుడి కూడా తేలేదు. అయినా కరీంనగర్ వాళ్లు బీజేపీకే ఓటు వేస్తున్నారు. బీజేపీ మోసం ఆ దేవుడు రామునికి కూడా అర్థం అయింది. అందుకే అయోధ్యలో బీజేపీని ఓడగొట్టారు. కానీ కరీంనగర్‌లో మాత్రం బీజేపీనే గెలిపిస్తున్నారు' అని కేటీఆర్ అన్నారు.

'కాంగ్రెస్ దొంగ మాటలు హైదరాబాద్ ప్రజలు నమ్మలేదు. కానీ ఊళ్లలో నమ్మి మోసపోయారు. చాలా మంది మా ఎమ్మెల్యే ఓడిపోయినా.. కేసీఆర్ గెలుస్తాడు కదా అనుకున్నారు. అందరూ అలాగే అనుకోవడంతో కేసీఆర్ సీఎం కాలేకపోయారు. బంగారు పళ్లెంలో పెట్టి ఇచ్చిన తెలంగాణను కాంగ్రెస్ ప్రబుత్వాన్ ఆగమాగం చేసింది' అని సిరిసిల్ల ఎమ్మెల్యే, మాజీ మంత్రి కేటీఆర్ మండిపడ్డారు.

## బీసీ రిజర్వేషన్ల పై BRS గరం.. గరం..

- బీసీ రిజర్వేషన్ల అంశంలో రేవంత్ ప్రభుత్వంపై బీఆర్ఎస్ తీవ్ర విమర్శలు
- కాంగ్రెస్ విశ్వాసఘాతం చేస్తోంది
- జీవో లేకుండానే కోర్టు కేసులు కాంగ్రెస్ కుట్ర.

**సిద్దిపేట పవర్, తెలంగాణ బ్యూరో:**




తెలంగాణ భవన్‌లో జరిగిన ప్రెస్‌మీట్‌లో బీఆర్ఎస్ పార్టీకి చెందిన మాజీ మంత్రులు మధుసూదనాచారి, శ్రీనివాస్ గౌడ్, గంగుల కమలాకర్ కాంగ్రెస్ ప్రభుత్వంపై బీసీ రిజర్వేషన్ల విషయంలో తీవ్ర ఆరోపణలు చేశారు. ఈ అంశంలో కాంగ్రెస్ పార్టీ విశ్వాస ఘాతుకానికి పాల్పడుతోందని వారు ఆరోపించారు.

ఈ సమావేశంలో మధుసూదనాచారి మాట్లాడుతూ.. బీసీలకు ఉన్న 42 శాతం రిజర్వేషన్లను అమలు చేసేందుకు అవకాశాలు ఉన్నప్పటికీ, వాటిని ప్రభుత్వం నీరుగారుస్తోందని అన్నారు. కాంగ్రెస్ పాలిత రాష్ట్రాల్లో కుల గణన జరగలేదని, బీసీ బిల్లు గురించి మాట్లాడడానికి ముఖ్యమంత్రి ఢిల్లీకి వెళ్ళినా దీనిపై మాట్లాడలేదని ఆయన విమర్శించారు. ఒకవేళ తమ మనసు గాయపడితే పర్యవసానాలు తీవ్రంగా ఉంటాయని హెచ్చరించారు. అలాగే శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ.. ప్రభుత్వం జీవో ఇవ్వక ముందే కొందరు కోర్టుకు వెళ్ళడంపై ప్రశ్నించారు. కేంద్రంలో బీసీ మంత్రిత్వ శాఖ లేదని, రాష్ట్రంలో బీసీలకు మంత్రి పదవులు కూడా కేటాయించలేదని విమర్శించారు. రేవంత్ ప్రభుత్వం కేంద్రంపై ఒత్తిడి తీసుకురావడంలో విఫలమైందని, కేవలం కేసీఆర్ నాయకత్వంలోనే బీఆర్ఎస్ బీసీల తరపున పోరాడుతుందని స్పష్టం చేశారు. అలాగే గంగుల కమలాకర్ మాట్లాడుతూ.. 42% జీవో ద్వారా ఎన్నికలు నిర్వహిస్తామని చెబుతూ, గత 22 నెలల్లో ఆ జీవో ఎందుకు ఇవ్వలేదని నిలదీశారు. జీవో ఇవ్వకుండానే కొందరు కోర్టుకు వెళ్ళడం కాంగ్రెస్ కుట్ర అని ఆరోపించారు. అఖిలపక్షాన్ని ప్రధాని వద్దకు తీసుకువెళ్లి సమస్యను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. రేవంత్ ప్రభుత్వం "బీసీ రిజర్వేషన్లు అనే పులిపై స్వారీ చేస్తోందని" తాము ముందే చెప్పామని, మాట తప్పితే తీవ్ర పరిణామాలు తప్పవని హెచ్చరించారు.

## కాళ్లు కట్టేసి లాఠీలతో బాదడమేనా.. ప్రజాస్వామ్యమా..?

- నల్గొండలో గిరిజన యువకుడిపై పోలీసుల దమనకాండ
- కాంగ్రెస్ పాలనపై హరీశ్ రావు తీవ్ర విమర్శలు
- "యూరియా అడగడమే పాపమా?" – హరీశ్ ప్రశ్న
- పోలీసులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్

**సిద్దిపేట పవర్, హైదరాబాద్:**




నల్గొండ జిల్లాలో జరిగిన ఒక ఘటనను మాజీ మంత్రి హరీశ్ రావు తీవ్రంగా ఖండించారు. యూరియా కోసం ధర్నా చేసిన ఒక గిరిజన యువకుడిపై పోలీసులు కులం పేరుతో దూషిస్తూ, పోలీస్ స్టేషన్‌కు తీసుకెళ్లి, కాళ్లు కట్టి లాఠీలతో బాదడం ప్రజాస్వామ్యానికి విరుద్ధమని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రజా పాలన పేరిట కాంగ్రెస్ ప్రభుత్వం దమనకాండ సాగిస్తోందని ఆరోపించిన హరీశ్ రావు, యూరియా కావాలంటూ ధర్నాలో పాల్గొనడమే ఆ యువకుడి చేసిన తప్పా అని ప్రశ్నించారు. "రేవంత్ రెడ్డికి అధికారం రావడం అంటే అరాచకానికి అధికారం తోడైనట్లుంది. ప్రశ్నిస్తే దాడులు, నిలదీస్తే కేసులు, అక్రమ అరెస్టులు... ఇంతవరకు కాంగ్రెస్ ప్రభుత్వ పాలనలో ఇవే కనిపిస్తున్నాయి" అని విమర్శించారు. 22 నెలలుగా పాలనను గాలికి వదిలేసి, దౌర్జన్యమే కొనసాగుతోందని ఆయన ఆరోపించారు. లాఠీ దెబ్బలకు నడవలేని స్థితికి చేరుకున్న ఆ యువకుడి భవిష్యత్తుకు ప్రభుత్వం పూర్తిగా బాధ్యత వహించాలని డిమాండ్ చేశారు. థర్డ్ డిగ్రీ విధానాలతో గిరిజన యువకుడిపై కర్కశంగా వ్యవహరించిన పోలీసులపై వెంటనే విచారణ జరిపి, కఠిన చర్యలు తీసుకోవాలని హరీశ్ రావు డిమాండ్ చేశారు.

# వారాంతంలోగా స్థానిక నోటిఫికేషన్!

- హైకోర్టు గడువు ముంచుకొస్తుండటంతో సర్కారు నిర్ణయం
- అంతకుముందే బీసీలకు 42 శాతం రిజర్వేషన్ల కల్పనకు జీవో
- ముందు ఎస్ఈసీ షెడ్యూల్.. తర్వాత ఎన్నికల నోటిఫికేషన్
- రిజర్వేషన్ల ఖరారుకు అర్ధరాత్రి వరకు అధికారుల కసరత్తు
- సీల్డ్ కవర్లలో జిల్లా కలెక్టర్లకు నివేదికలు
- తొలుత ఎంపీటీసీ, జెడ్పీటీసీ రిజర్వేషన్లు ఖరారు చేయాలని సర్కారు ఆదేశాలు

**సిద్దిపేట పవర్, తెలంగాణ బ్యూరో:**




స్థానిక సంస్థల ఎన్నికల నోటిఫికేషన్ ఈ వారాంతంలోగా వెలువడే అవకాశాలున్నాయని తెలుస్తోంది. ఈ నెలా ఖరులోగా స్థానిక ఎన్నికలు నిర్వహించాలని హైకోర్టు ఆదేశించిన నేపథ్యంలో.. ఆలోగానే నోటిఫికేషన్ జారీ చేయడం వల్ల ఆ ఆదేశాలను పాటించినట్టు అవుతుందని ప్రభుత్వం భావి స్తున్నట్టు సమాచారం. దీనికిముందే బీసీలకు 42 శాతం రిజర్వేషన్ల కల్పనకు ప్రభుత్వం జీవో జారీ చేస్తుందని, ఆ వెంటనే ఎన్నికల నిర్వహణ తేదీ ఖరారు చేస్తూ రాష్ట్ర ఎన్నికల సంఘానికి (ఎస్ఈసీ) సమాచారం తెలియజేస్తుందనే చర్చ అధికార వర్గాల్లో జరుగుతోంది. ముందుగా ఎస్ఈసీ షెడ్యూల్ జారీ చేస్తుందని, మరుసటిరోజు నోటిఫికేషన్ విడుదల చేయొచ్చునని చెబుతున్నారు. బీసీలకు స్థానిక సంస్థల్లో, విద్య, ఉపాధి, రాజకీయ రంగాల్లో 42 శాతం రిజర్వేషన్లు కల్పిస్తామని కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టోలో హామీ ఇచ్చిన సంగతి తెలిసిందే. 42 శాతం రిజర్వేషన్లపై బీసీ సంక్షేమ శాఖ లేదా ప్రణాళిక శాఖ జీవో జారీ చేసిన తర్వాత, దీని ఆధారంగా పంచాయతీరాజ్ అధికారులు స్థానిక సంస్థల్లో బీసీలకు 42 శాతం రిజర్వే షన్లపై జీవో జారీ చేస్తారని అంటున్నారు.

**రిజర్వేషన్లు బయటకు పొక్కొద్దు..**

మంగళవారం కల్లా ఎంపీటీసీ స్థానాలు, ఎంపీపీ అధ్యక్షులు, జెడ్పీటీసీ స్థానాలు, వార్డు సభ్యులు, సర్పంచ్‌ల రిజర్వేషన్లు ఖరారు చేయాలని రాష్ట్ర ప్రభుత్వం ఆదేశించిన విషయం తెలిసిందే. దీంతో అర్ధరాత్రి దాకా జిల్లాలు, మండలాలు, గ్రామ పంచాయతీ కార్యాలయాల్లో దీనికి సంబంధించిన కసరత్తు పూర్తిచేసిన అధికారులు, సిబ్బంది.. ఆ మేరకు నివేదికలను సీల్‌డ్‌కవర్లలో జిల్లా కలెక్టర్లకు అందజేసినట్టు సమాచారం. ఖరారు చేసిన రిజర్వేషన్లను ఎట్టిపరిస్థితుల్లోనూ బయటికి వెల్లడించవద్దని అధికారులకు హెచ్చరికలు జారీ అయ్యాయి. దీంతో వీటిపై వివరాలు చెప్పడానికి పీఆర్ ఆర్‌డీ అధికారులు, సిబ్బంది నిరాకరిస్తున్నారు. కాగా క్షేత్రస్థాయిలో వార్డులు, సర్పంచ్‌ల రిజర్వేషన్ల ప్రక్రియను జాగ్రత్తగా పరిశీలించాల్సి ఉండడంతో వీటి ఖరారుకు అధిక సమయం పట్టినట్టు తెలుస్తోంది.

**వార్డు సభ్యులు, సర్పంచ్‌ల రిజర్వేషన్లు కూడా..**

బీసీలకు 42 శాతం రిజర్వేషన్లపై ప్రభుత్వం జీవో జారీ చేశాక...జిల్లాల్లో ఇప్పటికే సిద్ధం చేసిన రిజర్వేషన్ల జాబితాలను పరిశీస్తారు. ఏమైనా మార్పు చేర్పులుంటే సరి చేయాలని నిర్ణయించినట్టు సమాచారం. తొలుత ఎంపీటీసీ, జెడ్‌పీటీసీ స్థానాల రిజర్వేషన్లు ఖరారు చేయాలని కలెక్టర్లకు ఉన్నతాధికారులు సూచించారు. అయితే వీటితో పాటు వార్డు సభ్యులు, సర్పంచ్‌ల రిజర్వేషన్లు కూడా పూర్తి చేయాలనే ఆదేశాలతో.. వాటిని కూడా జిల్లా, మండల, గ్రామ అధికారులు పూర్తి చేసినట్టు తెలుస్తోంది. జిల్లా పరిషత్ చైర్మన్ల రిజర్వేషన్లను పంచాయతీరాజ్ కమిషనర్ ఖరారు చేయాల్సి ఉండగా, అది కూడా పూర్తయినట్టు ప్రచారం జరుగుతోంది.

**రాజకీయంగా ప్రయోజనం పొందేందుకు...**

ఈ ఎన్నికల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పిస్తూ ప్రభుత్వం నిర్ణయం తీసుకున్నందున.. దీని ద్వారా అధికార పార్టీకి ఈ ఎన్నికల్లో పూర్తి లబ్ధి చేకూరుతుందని భావిస్తున్నారు. ఈ నేపథ్యంలో మెజారిటీ జెడ్పీలు, ఎంపీటీసీ, జెడ్‌పీటీసీ, సర్పంచ్ స్థానాల్లో గెలిచుకునేందుకు వీలుగా ముందుగా మండల, జిల్లా పరిషత్ ఎన్నికలు నిర్వహించాలనే ఆలోచనలో ఉన్నారు. ఈ వారం లోగా నోటిఫికేషన్ వెలువడితే..మూడు వారాల వ్యవధిలో రెండు విడతల్లో ఎంపీటీసీ, జెడ్‌పీటీసీ ఎన్నికలు పూర్తిచేయాలనే ఆలోచనతో ప్రభుత్వం ఉన్నట్టుగా తెలుస్తోంది.

ఇవి ముగిశాక కొన్నిరోజుల అంతరంతో గ్రామ పంచాయతీ ఎన్నికల నోటిఫికేషన్ విడుదల చేసి ఆ తర్వాత మూడు వారాల వ్యవధిలోనే ఆ ప్రక్రియ ముగించాలని భావిస్తున్నట్టు తెలిసింది. ఒకవేళ నెలాఖరులోగా నోటిఫికేషన్ సాధ్యం కాని పక్షంలో.. కోర్టు ఆదేశాల నేపథ్యంలో ఇంతవరకు జరిపిన కసరత్తుకు సంబంధించిన వివరాలు హైకోర్టుకు తెలియజేసి మరింత సమయం కోరే అవకాశాలున్నాయని ప్రచారం జరుగుతోంది.

**రిజర్వేషన్లు ఇలా..!**

రాష్ట్ర ప్రభుత్వం జారీ చేసిన ఉత్తర్వుల ప్రకారం చూస్తే..జిల్లా ప్రజా పరిషత్‌లు (జెడ్పీపీలు) 31, జెడ్పీటీసీ స్థానాలు 565 , మండల ప్రజాపరిషత్‌లు 565, ఎంపీటీసీ స్థానాలు 5,763, గ్రామపంచాయతీలు- 12,760, వార్డుల సంఖ్య 1,12,534 గా ఖరారు అయ్యాయి. తెలంగాణ ఏర్పాటయ్యాక 2019లో పంచాయతీ, ఎంపీటీసీ, జెడ్పీటీసీ ఎన్నికలు జరిగాయి. అప్పుడు ఎంపీపీ, జెడ్పీటీసీ స్థానాలు 570, ఎంపీటీసీలు 5,817, గ్రామపంచాయతీలు 12,848గా ఉన్నాయి.

అయితే ఇప్పుడు 1 జెడ్పీపీ, 5 జెడ్పీటీసీ, 5 ఎంపీపీలు, 54 ఎంపీటీసీ స్థానాలు, 185 గ్రామ పంచాయతీలు తగ్గాయి. మేడ్చల్-మల్కాజిగిరిలోని మెజారిటీ గ్రామ పంచాయతీలు మున్సిపాలిటీల్లో విలీనం కావడంతో గ్రామీణ జిల్లా ఉనికి లేకుండా పోయింది. ఒక జెడ్పీపీ, 4 జెడ్పీటీసీల సంఖ్య తగ్గుదలకు ఇది కారణంగా నిలుస్తోంది.

# ఓటర్ చోరీ ఉద్యమంలో నైతిక విజయం

- పాట్నా CWC సమావేశంలో మహేష్ కుమార్ ప్రసంగం
- ఓటర్ చోరీ ఉద్యమంలో నైతిక విజయం
- తెలంగాణ బీసీ రిజర్వేషన్లలో దేశానికి ఆదర్శం
- రాహుల్ గాంధీ నాయకత్వంలో ప్రజా పోరాటం మరియు మద్దతు

**సిద్దిపేట పవర్, హైదరాబాద్:**



పాట్నా లో జరిగిన కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ కమిటీ (CWC) సమావేశంలో తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ టీ (TPCC) అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ ప్రధాన ప్రసంగం చేశారు. ఆయన ప్రసంగంలో ప్రధానంగా ఓటర్ చోరీ ఉద్యమం, బీసీ రిజర్వేషన్ల అమలు, రాహుల్ గాంధీ నాయకత్వంలో సాగిన ప్రజా ఉద్యమాలపై ఫోకస్ పెట్టారు. మహేష్ కుమార్ చెప్పారు, "ఓటర్ చోరీపై కాంగ్రెస్ పార్టీ తీసుకున్న ప్రయత్నాలు నైతిక విజయం సాధించాయి. బీసీ రిజర్వేషన్ల కోసం తెలంగాణ చూపిన పోరాటం దేశానికి ఆదర్శంగా నిలిచింది." ఆయన అంతకుముందు రాహుల్ గాంధీ నాయకత్వంలో చేపట్టిన ఉద్యమాలకు ప్రజల నుంచి అద్భుతమైన స్పందన వస్తోందని, ఓటర్ చోరీ కారణంగానే బీజేపీ మూడోసారి గెలిచిందని ప్రజలు నమ్ముతున్నారని తెలిపారు.

ప్రజా పోరాటం ద్వారా రాహుల్ గాంధీ , కాంగ్రెస్ పార్టీ బీజేపీపై నైతిక విజయం సాధించారని మహేష్ గౌడ్ స్పష్టం చేశారు. బీసీ రిజర్వేషన్ల విషయంలో రాహుల్ గాంధీ చేపట్టిన భారత్ జోడో యాత్ర , రాష్ట్రంలో ప్రభుత్వ చర్యలు ఫలితంగా 42% రిజర్వేషన్లు విద్య, ఉద్యోగ, రాజకీయ విభాగాల్లో అమలు దశకు చేరాయని చెప్పారు. తెలంగాణ బీసీ రిజర్వేషన్ల వ్యవస్థ దేశానికి రోల్ మోడల్‌గా నిలిచిందని ఆయన చెప్పారు.

మహేష్ గౌడ్ ప్రస్తావించారు, "రాహుల్ గాంధీ సామాజిక న్యాయం కోసం చేస్తున్న కృషి, ప్రజా పోరాటం , పార్టీ విధానాల అమలు నేటి సమాజానికి ఆదర్శం. ఈ మార్గదర్శనం ప్రతి ఒక్కరికి ప్రేరణగా నిలుస్తుంది." ఈ సమావేశంలో AICC ఇంచార్జ్ మీనాక్షి నటరాజన్ కూడా ప్రసంగించి పార్టీ పాలన, సామాజిక సమానత్వం, రాష్ట్రాల అభివృద్ధి కోసం కాంగ్రెస్ పార్టీ తీసుకుంటున్న ప్రయత్నాలపై వివరించారు. సారాంశంగా, పాట్నా CWC సమావేశం తెలంగాణలో బీసీ రిజర్వేషన్లు, ఓటర్ చోరీపై కాంగ్రెస్ పార్టీ నాటి వ్యూహాలను, రాహుల్ గాంధీ నాయకత్వంలోని సామాజిక పోరాటాలను ప్రస్తుత దేశ రాజకీయ దృశ్యంలో రీహైలైట్ చేసింది.

## హైడ్రాకు అదనంగా రూ.69 కోట్లు విడుదల

**సిద్దిపేట పవర్, హైదరాబాద్:**

హైదరాబాద్ నగరంలో విపత్తులను ఎదుర్కోవడం, అత్యవసర పరిస్థితుల్లో ప్రజలకు సహాయపడడం, ఆస్తులను కాపాడడం వంటి ముఖ్య బాధ్యతలు నిర్వర్తిస్తున్న హైదరాబాద్ డిజాస్టర్ రెస్పాన్స్ అండ్ అసెట్ ప్రొటెక్షన్ ఏజెన్సీ (హైడ్రా) కు ప్రభుత్వం భారీగా నిధులను విడుదల చేసింది. హైదరాబాద్ మెట్రోపాలిటన్ ఏరియా అర్బన్ డెవలప్‌మెంట్ డిపార్ట్‌మెంట్ సెక్రటరీ ఇలంబర్తి బుధవారం ఉత్తర్వులు జారీ చేస్తూ మొత్తం రూ.69 కోట్లు హైడ్రాకు మంజూరు చేశారు. ముఖ్యంగా ఈ నిధులు బడ్జెట్‌లో ముందస్తుగా కేటాయించబడకపోయినా, అత్యవసర అవసరాలను దృష్టిలో పెట్టుకొని అదనంగా విడుదల చేసినట్టు ఉత్తర్వుల్లో స్పష్టంచేశారు. ఇది కాకుండా, హైడ్రాలో పనిచేస్తున్న అవుట్‌సోర్సింగ్ ఉద్యోగుల పరిస్థితిని దృష్టిలో పెట్టుకొని జీహెచ్‌ఎంసీ నుంచి మ్యాచింగ్ గ్రాంట్స్ కింద మరో రూ.20 కోట్లు హైడ్రాకు విడుదల చేసినట్టు అధికారులు తెలిపారు. గత కొంతకాలంగా ఉద్యోగుల వేతనాలు పెండింగ్‌లో ఉండటంతో వారు తీవ్ర ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఈ తాజా నిధుల విడుదలతో పెండింగ్‌లో ఉన్న వేతనాలను క్లియర్ చేయడానికి మార్గం సుగమం అవుతుందని సంబంధిత అధికారులు స్పష్టంచేశారు. హైడ్రా విపత్తు నిర్వహణలోనే కాకుండా వర్షాకాలం, వరదలు, భూకంపాలు, అగ్ని ప్రమాదాలు వంటి అనుకోని పరిస్థితుల్లో ముందుండి సహాయ చర్యలు చేపడుతుంది. అలాంటి సందర్భాల్లో రిస్క్ తీసుకుంటూ పనిచేసే ఉద్యోగులు చాలా కాలంగా వేతనాలు అందక నిరాశలో ఉన్నారు. ఈ కొత్త నిధుల మంజూరుతో వారి సమస్యలకు కొంతవరకు పరిష్కారం లభించనుంది. అదనపు నిధుల మంజూరుతో హైడ్రా మరింత సమర్థవంతంగా పనిచేసే అవకాశం ఉందని అధికారులు భావిస్తున్నారు. ఆధునిక పరికరాలు, రక్షణ సామాగ్రి కొనుగోలు చేయడంలో ఈ నిధులు ఉపయోగపడతాయి. దీని వల్ల అత్యవసర పరిస్థితుల్లో హైడ్రా వేగవంతంగా స్పందించగలదు. హైదరాబాద్ వంటి మెట్రో నగరంలో విపత్తు నిర్వహణకు ఎప్పటికప్పుడు నిధులు, సదుపాయాలు అవసరమవుతుంటాయి.

# వారిని నేను ఆహ్వానిస్తున్నా

- తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కవిత
- రాష్ట్ర సాధన కోసం అందరం కలిసి పని చేసి విజయం సాధించామన్న కవిత
- తదుపరి లక్ష్యం సామాజిక తెలంగాణ కోసం అందరం కలిసి సాగుదామని పిలుపు
- జాగృతిలో చేరే కొత్తవారికి కూడా సముచిత స్థానం కల్పిస్తామని హామీ

**సిద్దిపేట పవర్, హైదరాబాద్:**



సామాజిక తెలంగాణ కోసం పని చేసేవారిని ఆహ్వానిస్తున్నట్లు తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత పేర్కొన్నారు. ఈరోజు ఆమె మాట్లాడుతూ, తెలంగాణ రాష్ట్రాన్ని సాధించేందుకు మనమందరం ఐక్యంగా పోరాడి విజయం సాధించామని గుర్తు చేశారు. తదుపరి లక్ష్యమైన సామాజిక తెలంగాణను సాధించే దిశగా మనమందరం కలిసి ముందుకు సాగుదామని ఆమె పిలుపునిచ్చారు. ఆత్మగౌరవంతో కూడిన తెలంగాణ కోసం పాటుపడదామని కవిత అన్నారు. పునరేకీకరణ కోసం ఐక్యంగా పోరాటం చేయాలని ఆమె పిలుపునిచ్చారు. రాష్ట్రంలో పేదల పక్షాన నిలబడి తాము పోరాడుతామని ఆమె స్పష్టం చేశారు. సామాజిక తెలంగాణ కోసం పనిచేస్తామని ముందుకు వచ్చిన రంగారెడ్డి జిల్లావాసులను ఆమె సాదరంగా ఆహ్వానించారు. జాగృతిలో ఇదివరకే ఉన్న నాయకత్వంతో పాటు, కొత్తగా చేరుతున్న వారికి కూడా సముచిత స్థానం కల్పిస్తామని ఆమె హామీ ఇచ్చారు. కుత్బుల్లాపూర్ ప్రాంతంతో సహా నగరంలోని హైడ్రా బాధితులైన పేదల తరఫున తాము పోరాడుతామని ఆమె తెలిపారు. భవిష్యత్తులో కూడా పేద ప్రజల కోసం తమ పోరాటం కొనసాగుతుందని కవిత స్పష్టం చేశారు.

# జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలో 100% బీజేపీ విజయం సాధిస్తుంది

- తెలంగాణలో బీజేపీ స్థిరంగా ఎదుగుతోంది
- జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలో 100% బీజేపీ గెలుస్తుంది
- కిషన్ రెడ్డి నేతృత్వంలో విజయం ఖాయం.

**సిద్దిపేట పవర్, హైదరాబాద్:**

బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు రామచందర్ రావు అధ్యక్షతన బీజేపీ ఆఫీస్ బేరర్స్ మొదటి సమావేశం జరిగింది. ఈ సమావేశంలో ఆయన పలు కీలక అంశాలను ప్రస్తావించారు. ఇందులో భాగంగా.. తెలంగాణలో బీజేపీ క్రమంగా ఎదుగుతోందని, ఒకప్పుడు గ్రామాల్లో ఒకటి రెండు ఓట్లు వచ్చిన చోట ఇప్పుడు వందల సంఖ్యలో ఓట్లు వస్తున్నాయని రామచందర్ రావు పేర్కొన్నారు. తెలంగాణ ప్రజలు బీజేపీని గుర్తించారని, గెలుపు చూస్తున్నామని తెలిపారు.

తెలంగాణ రాష్ట్రం సోనియా గాంధీ ఇచ్చారని కాంగ్రెస్, కేసీఆర్ తెచ్చారని బీఆర్ఎస్ చెబుతున్నాయని.. కానీ, పార్లమెంట్‌లో బిల్లుకు బీజేపీ మద్దతు ఇవ్వడం వల్లే తెలంగాణ వచ్చిందని ఆయన స్పష్టం చేశారు. ఉద్యమ సమయంలో ఆత్మహత్యలకు కాంగ్రెస్ కారణమని ఆరోపించారు. గత పదేళ్లుగా పాలకులు మాటలతో మభ్యపెట్టారని, కాంగ్రెస్ ఇచ్చిన ఏ ఒక్క డిక్లరేషన్ కూడా అమలు కాలేదని విమర్శించారు. బీఆర్ఎస్, కాంగ్రెస్ ప్రభుత్వాలు విద్యా వ్యవస్థను భ్రష్టు పట్టించాయని, గ్రూప్ 1 పోస్టులను భర్తీ చేయలేకపోతున్నాయని అన్నారు. అలాగే బీసీలను కాంగ్రెస్ మోసం చేసిందని, అయితే కేంద్రంలో మోడీ ప్రభుత్వం విశ్వకర్మ పథకం తెచ్చిందని తెలిపారు. 42 శాతం రిజర్వేషన్లకు బీజేపీ మద్దతు ఇస్తుందని, జీఓ ఇస్తే తాము కూడా మద్దతు ఇస్తామని హామీ ఇచ్చారు. జీఎస్టీ వల్ల అన్ని వర్గాల ప్రజలకు లాభం చేకూరిందని, నిత్యావసరాలు తక్కువ ధరలకు దొరకడానికి మోడీయే కారణమని చెప్పారు. ఆయుష్మాన్ భారత్, కిసాన్ సమ్మాన్ వంటి కేంద్ర పథకాలు తెలంగాణలో ప్రజలకు చేరడం లేదని ఆరోపించారు. రాష్ట్రానికి 12 లక్షల కోట్ల రూపాయలు వచ్చాయని తెలిపారు.

ఇంకా.. గత బీఆర్ఎస్ ప్రభుత్వం రాష్ట్రాన్ని లోటు చేసిందని, ఇప్పుడు కాంగ్రెస్ కూడా అదే పని చేస్తుందని విమర్శించారు. ఎరువుల కొరత రాష్ట్ర ప్రభుత్వ పరిపాలనా లోపమేనని అన్నారు. ఆఫీస్ బేరర్లు హైదరాబాద్‌ను వదిలి గ్రామాలకు వెళ్లి పార్టీ అభివృద్ధికి కృషి చేయాలని, కేంద్రం చేస్తున్న పనులను ప్రజలకు వివరించాలని పిలుపునిచ్చారు. ఇక రాష్ట్రంలోని స్థానిక ఎన్నికలను ఆపొద్దని, వాటిలో బీజేపీ గెలుస్తుందని ధీమా వ్యక్తం చేశారు. జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలో కిషన్ రెడ్డి నాయకత్వంలో వంద శాతం బీజేపీ గెలుస్తుందని తెలిపారు. రేవంత్ రెడ్డికి ఆట చేతగాక కిషన్ రెడ్డిపై మాట్లాడుతున్నారని విమర్శించారు.

# జగదేవపూర్ ప్రభుత్వ కళాశాలలో ఫ్రెషర్స్ డే

**సిద్దిపేట పవర్ గజ్వేల్ నియోజకవర్గం ప్రతినిధి :**

ప్రభుత్వ జూనియర్ కళాశాల జగదేవపూర్ లో ఫ్రెషర్స్ డే పార్టీ ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి కళాశాల ఇన్చార్జి ప్రిన్సిపల్ విజయ్ కుమార్ మాట్లాడుతూ విద్యార్థినీ విద్యార్థులు స్వానుభవంతో ఎన్నో విషయాలు నేర్చుకోవచ్చని ప్రతి విద్యార్థిమంచి క్రమశిక్షణతో మెదులుతూ చక్కగా విద్యను అభ్యసించి ఇంటర్మీడియట్ లో మంచి మార్కులతో ఉత్తీర్ణత సాధించాలని ఉన్నత పదవులు అధిరోహించి ఇటు కళాశాలకు అటు తల్లిదండ్రులకు అధ్యాపకులకు మంచి పేరు తేవాలని కోరారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ తో పాటు అధ్యాపక అధ్యాపకేతర బృందం పాల్గొన్నారు. విద్యార్థిని విద్యార్థులు వారి ఆట పాటలతో కార్యక్రమం ఆసాంతం అలరించారు. ఈ కార్యక్రమానికి హాజరై జగదేవపూర్ మాజీ సర్పంచ్ బుద్ధ జ్యోతి మహేందర్ విద్యార్థుల సౌకర్యం కోసం దాదాపు 20 వేల రూపాయల విలువ చేసే స్పోర్ట్స్ డ్రెస్సులు అందించారు.జీడిపల్లి వెంకటరెడ్డి జగదేవపూర్ వాస్తవ్యులు విద్యార్థుల కోసం తన వంతుగా ఒక పది డ్రెస్సులు అందించారు. ఎస్ వి గ్రూప్స్ అధినేత

పేర్ల సత్తయ్యని మిగతా దాతలు అందరినీ కళాశాల ప్రిన్సిపాల్ అధ్యాపక అధ్యయపకే తర బృందం ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేసి ఘనంగా సన్మానించారు.





# ఆపదలో అండగా రజక సంఘం

జగదేవపూర్ మండల పరిధిలోని బస్వాపూర్ గ్రామానికి చెందిన బసవరాజు శివయ్య అనే వృద్ధుడి అనారోగ్యంతో మృతి చెందాడు.విషయం తెలుసుకున్న మండల రజక సంఘం నాయకులు ఆర్థిక సహాయం అందజేశారు. ఈ సందర్భంగా గజ్వేల్ నియోజకవర్గ రజక సంఘం అధ్యక్షుడు రాచమల్ల ఎల్లేష్ ఆధ్వర్యంలో బుధవారం రజక సంఘం నాయకులు బస్వాపూర్ గ్రామంలో మృతుడి కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు. అనంతరం వారి కుటుంబానికి రూ.5 వేల రూపాయల ఆర్థిక సాయం అందజేశారు.

ఈ సందర్భంగా గజ్వేల్ నియోజకవర్గం రజక సంఘం అధ్యక్షుడు రాచమల్ల ఎల్లేష్ మాట్లాడుతూ రజక సంఘం నాయకులు తమ జాతి కోసం చేస్తున్న సేవా కార్యక్రమాలు ఇతరులకు ఆదర్శప్రాయంగా నిలుస్తున్నాయని కొనియాడారు.భవిత కుటుంబాలకు అండగా ఉంటామని పేర్కొన్నారు.

ఈ కార్యక్రమంలో మండల రజక సంఘం నాయకులు వడ్లకొండ శ్రీనివాస్ రాచకొండ సీతా రాములు యాదగిరి బాల్ నరసయ్య రాచమల్ల నర్సింలు రమేష్ సత్తయ్య నారాయణ బసవరాజు నారాయణ యాదగిరి చంద్రయ్య వడ్లకొండ రవి వడ్లకొండ కృష్ణయ్య తదితరులు పాల్గొన్నారు.

# సాగు వివరాల నమోదు తప్పనిసరి

- **జిల్లా వ్యవసాయ అధికారి స్వరూప రాణి**

జగదేవపూర్ ప్రతి రైతు సాగుచేసిన పంటల వివరాలను తప్పనిసరిగా నమోదు చేసుకోవాలని సిద్దిపేట జిల్లా వ్యవసాయ అధికారి స్వరూపరాణి అన్నారు. జగదేవపూర్ మండలంలోని తీగుల్ గ్రామంలో పత్తి, వరి పంటలను క్షేత్రస్థాయిలో ఆమె పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ జిల్లాలో పంటల సాగు వివరాలు నమోదు ప్రక్రియ వేగవంతంగా జరుగుతుందని, వ్యవసాయ విస్తీర్ణ అధికారులు క్రాప్ సర్వేలో నిమగ్నమయ్యారని తెలిపారు. సర్వే ముగియగానే ఏ ఈ ఓ లు సంబంధిత జాబితాను గ్రామ పంచాయతీల్లో ప్రదర్శిస్తారని, అభ్యంతరాలుంటే రైతులు తెలియజేయాలని సూచించారు. క్రాప్ బుకింగ్ చేయని రైతులకు కొనుగోలు ప్రయోజనాలు వర్తించవని అన్నారు. మొక్కజొన్న, పప్పు ధాన్యాలు లాంటి కోతలు పూర్తయిన పంటలు కూడా రైతులు పంట నమోదు చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి వసంతరావు, ఏఈఓ సాయి ప్రసన్న రైతులు పాల్గొన్నారు.



# తల్లి తండ్రులు లేని పిల్లలకు అఖిల రాజ్ ఫౌండేషన్ చేయూత

దుబ్బాక: సిద్దిపేట జిల్లా దుబ్బాక మున్సిపాలిటీ పరిధిలోని చెల్లాపూర్ వార్డుకు చెందిన సంగోజి వెంకటస్వామి ఇటీవల అనారోగ్యంతో మరణించగా ఆయన భార్య పల్లవి సహితం ఆరేళ్ల క్రితం మరణించింది. వారి కుమారుడు విషగ్న, కూతురు తేజేశ్వని తల్లి తండ్రులు కోల్పోయి అనాథలుగా మారారు. సోషల్ మీడియా ద్వారా తెలుసుకున్న అఖిల రాజ్ ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షుడు కూకట్ పల్లి ఎస్ఐ తౌడ సత్యనారాయణ చిన్నారులను చేరదీయడానికి ముందుకొచ్చింది. బుధవారం బాధిత కుటుంబానికి బియ్యం, నిత్యావసర సరుకులను ట్రస్టు సభ్యులు అందజేశారు. ఈ సందర్భంగా ఫౌండేషన్ సభ్యులు మాట్లాడుతూ పిల్లల బంధువులు ఒప్పుకుంటే పిల్లలను దత్తత తీసుకోవడానికి ముందుకొచ్చిందని తెలిపారు. ప్రతి నిరుపేద కుటుంబానికి ఆదుకోవడమే ధ్యేయంగా అఖిల రాజ్ ఫౌండేషన్ పని చేస్తుందని తెలిపారు. అనాథలైన పిల్లలకు మానవత్వం ఉన్న వాళ్లు సహకారం అందించాలని కోరారు. బాధిత కుటుంబ సభ్యులు పౌండేషన్ కు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ సభ్యులు బిట్ల భాస్కర్, ఇనుప రవి, కంకణాల చంద్రం, ఏడవేణి లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.





# చీకోడ్ లో పోషక వారోత్సవాలు

దుబ్బాక: దుబ్బాక మండలం చీకోడ్ గ్రామంలోని మొదటి అంగన్వాడీ కేంద్రంలో బుధవారం పోషక వారోత్సవాలను నిర్వహించారు. కూరగాయలు, మిల్లెట్స్, పిండి వంటలు, రక్త హినతపై గర్భిణీలు, బాలింతలు, కిశోర బాలికలకు అవగాహన కల్పించారు. చిన్నారులు, గర్భిణీలు, బాలింతల ఆరోగ్యంపై పలు సూచనలు చేశారు. మంచి ఆహారమే గర్భిణీలు, బాలింతలు, పిల్లలకు అందించాలని కోరారు. ఇంటి పరిసరాలను ఎప్పటికప్పుడు పరిశుభ్రంగా ఉంచుకోవాలని, ప్రతి రోజు కాచి చల్లార్చిన నీటిని తాగడం వల్ల అనేక రకాల ఆరోగ్య ప్రయోజనాలు ఉంటాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి శిరీష్, ఏఎన్ఎం లక్ష్మి, అంగన్వాడీ టీచర్ బండ విజయ తదితరులు పాల్గొన్నారు.

# వైద్య విద్య మెరుగుకు ఎన్ఎంసి, ఐఎంఏ కలిసి చేయాలి

- **ఎన్ ఎం సి చైర్మన్ డాక్టర్ అభిజిత్ సేర్**
- **స్టేట్ లెవెల్ కాంపిటీషన్ లో ప్రొఫెసర్ విశ్వ రెడ్డికి ఎక్సలెన్సీ అవార్డు**

**సికింద్రాబాద్, సెప్టెంబర్ 24 ( సిద్దిపేట పవర్ ):**

వైద్య విద్యలో నాణ్యత పెంచేందుకు జాతీయ వైద్య కమిషన్ (ఎన్ ఎం సి), ఇండియన్ మెడికల్ అసోసియేషన్ (ఐఎంఏ) లు కలిసి పనిచేయాలని ఎన్ ఎం సి చైర్మన్ డాక్టర్ అభిజిత్ సేర్ సూచించారు. హైదరాబాద్ సిటీ ఐఎంఏ 86వ ఫౌండేషన్ డే సెలబ్రేషన్స్ కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా కోఠి లో ఆధునికరించిన ఐఎంఏ నగర శాఖ కార్యాలయాన్ని ఆయన ప్రారంభించారు.

గచ్చిబౌలి లోని ఏఐజి హాస్పిటల్ ఆడిటోరియంలో జరిగిన కార్యక్రమంలో ఐఎంఎ ఫౌండేషన్ డే సెలబ్రేషన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్రస్థాయిలో నిర్వహించిన కాంపిటీషన్ లో "ఫ్యూచర్ ఆఫ్ మెడికల్ ప్రొఫెషన్స్ ఇన్ ఇండియా" అనే అంశంపై ఉత్తమ వ్యాసం రాసినందుకు హైదరాబాదుకు చెందిన ఎమర్జెన్సీ మెడిసిన్ ప్రొఫెసర్ డాక్టర్ విశ్వ రెడ్డికి సర్టిఫికెట్ ఆఫ్ ఎక్సలెన్సీ పురస్కారం లభించింది. ఈ మేరకు ఎన్ఎంసి జాతీయ చైర్మన్ డాక్టర్ అభిజిత్ సెట్ ఆమెకు పురస్కారాన్ని అందజేశారు. ఈ సందర్భంగా పలువురు వైద్య నిపుణులు పురస్కార గ్రహీత డాక్టర్ విశ్వ రెడ్డికి శుభాకాంక్షలు తెలిపి,అభినందించారు. డాక్టర్ దిలీప్ భానుశాలి, ప్రెసిడెంట్ ఎలెక్ట్ డాక్టర్ అనిల్ కుమార్ నాయక్, రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ ద్వారకనాథ్ రెడ్డి హైదరాబాద్ నగర అధ్యక్షులు డాక్టర్ శ్రీరంగ అబ్కారీ, టి ఎం సి చైర్మన్ తదితరులు మొక్కలు నాటారు. కార్యక్రమంలో ఏఐజి చైర్మన్ డాక్టర్ నాగేశ్వర్ రెడ్డి, డాక్టర్ పల్లం ప్రవీణ్, డాక్టర్ అశోక్, డాక్టర్ గట్టు శ్రీనివాసులు, డాక్టర్ నరేందర్ రెడ్డి, డాక్టర్ విజయ రావు, డాక్టర్ దయాల్ సింగ్, డాక్టర్ శ్రీలత తదితరులు పాల్గొన్నారు.







# మృతుని కుటుంబానికి అండగా నిలిచిన పల్లా

**చేర్యాల, సెప్టెంబర్ 24 (సిద్దిపేట పవర్)**

చేర్యాల మండలం ఆకునూరు గ్రామానికి చెందిన పోరండ్ల కృష్ణమూర్తి అనారోగ్యం తో మృతి చెందాడు..ఈ విషయం తెలుసుకున్న జనగామ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ ఆ కుటుంబానికి 5000 రూపాయల ఆర్థిక సాయం అందించి భవిష్యత్తులో అండగా ఉంటానని హామీ ఇచ్చారు..పోరండ్ల కృష్ణమూర్తి గతంలో కాంగ్రెస్ పార్టీ గ్రామ అధ్యక్షుడిగా ఉండి, పల్లా సమక్షంలో బి.ఆర్.ఎస్ పార్టీ లో కి చేరి పల్లా గెలుపు కోసం చాలా కష్టపడ్డాడు..ఈ సందర్భంగా కృష్ణమూర్తి కుటుంబ సభ్యులు ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి కి కృతజ్ఞతలు తెలిపారు.. కార్యక్రమంలో బి.ఆర్.ఎస్ మండల ప్రధాన కార్యదర్శి కోతి దాసు, మండల నాయకులు శనిగరం లక్ష్మణ్, గ్రామ అధ్యక్షులు పాల బాలరాజు, కోయినేని శ్రీనివాస్, MD అక్బర్ తదితరులు పాల్గొన్నారు



# ఉస్మానియా వైద్య కళాశాలకు ఐఎస్ఓ గుర్తింపు

**సికింద్రాబాద్, సెప్టెంబర్ 24 ( సిద్దిపేట పవర్ ):**

ఉస్మానియా వైద్య కళాశాలకు వరుసగా నాలుగోసారి ఐఎస్ఓ 90012015 గుర్తింపు లభించింది. బుధవారం ఆ సంస్థ ప్రతినిది శివయ్య గుర్తింపు పత్రాన్ని కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ రాజారావుకు అందజేశారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ మాట్లాడుతూ... కళాశాలకు నాలుగోసారి గుర్తింపు రావడం చాలా సంతోషకరమైన విషయం అన్నారు. కళాశాలలో మెరుగైన మౌలిక వసతులు, సదుపాయాలు, నాణ్యమైన విద్యా ప్రమాణాలు పెంపొందించడం మూలంగానే ఈ గుర్తింపు వచ్చింది అన్నారు. కళాశాలకు గుర్తింపు రావడానికి కృషి చేసిన అధ్యాపక బృందానికి, ఉద్యోగులకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ చారి, డాక్టర్ పద్మావతి, డాక్టర్ శంకర్ పాల్గొన్నారు.



# అంతర్జాతీయ ఇంద్రజాలికుడు సామల వేణుకు అమెరికాలో ప్రత్యేక సన్మానం

**సికింద్రాబాద్, సెప్టెంబర్ 24 ( సిద్దిపేట పవర్ ):**

ప్రఖ్యాత అంతర్జాతీయ ఇంద్రజాలికుడు ,ఇల్యూషనిస్ట్ సామల వేణు కు అమెరికాలోని హడ్సన్ కౌంటీ కమిషనర్ విలియం ఓ'డీ ఆ ప్రత్యేక అభినందన పత్రం (Proclamation) సమర్పించారు. ఆయన 40 ఏళ్లకు పైగా సామాజిక, సాంస్కృతిక, కళలు మరియు వినోద రంగాల్లో చేసిన సేవలకు గుర్తింపుగా ఈ పురస్కారం లభించింది. అదేవిధంగా కెర్నీ మేయర్ క్యారల్ జీన్ డాయిల్ మరియు న్యూ జెర్సీ సిటీ కౌన్సిల్ అధ్యక్షురాలు జాయిస్ వాటర్‌మ్యాన్ లు సామల వేణు కు ప్రత్యేక Citation సమర్పించి ఆయన ప్రతిభను సన్మానించారు. ఈ కార్యక్రమం న్యూ జెర్సీ సిటీ మేయర్ ఆఫీస్ లో నిర్వహించబడింది. పలువురు నాయకులు, శ్రేయోభిలాషులు ఈ వేడుకకు హాజరయ్యారు. సామల వేణు 40 ఏళ్ల కృషి, సామాజిక, సాంస్కృతిక, కళా మరియు వినోద రంగాలలో చేసిన సేవలను గుర్తిస్తూ ఈ సన్మానం చేసినట్లు నిర్వాహకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో రాజేందర్ దిచిపల్లి, సామాజిక కార్యకర్త అర్జుమంద్ జువేరియా (NJ), సామల పాల్గొన్నారు.



# పల్లా చిత్రపటానికి పాలాభిషేకం

- **పల్లా చొరవతో చేర్యాల పట్టణానికి 15 కోట్ల నిధుల విడుదల**

**చేర్యాల, సెప్టెంబర్ 24 (సిద్దిపేట పవర్)**

చేర్యాల పట్టణాభివృద్ధి కోసం జనగామ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి 15 కోట్ల నిధులను విడుదల చేయించిన సందర్భంగా చేర్యాల పట్టణ బి.ఆర్.ఎస్ నాయకులు ఆయన చిత్రపటానికి పాలాభిషేకం చేశారు..ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జనగామ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి కృషితో చేర్యాల పట్టణ రూపురేఖలు మారబోతున్నాయి అని ఆనందం వ్యక్తం చేశారు..అదే విధంగా చేర్యాల పట్టణాన్ని ప్రాంత అభివృద్ధి కొరకు పాటుపడే ఒకే ఒక్క నాయకుడు పల్లా మాత్రమే అని వారు అభివర్ణించారు..ఇలాంటి నేత మన జనగామ నియోజకవర్గానికి ఎమ్మెల్యే గా రావడం మన అదృష్టం వారు తెలిపారు..కార్యక్రమంలో ముస్త్యాల బాల్ నర్సయ్య, నిమ్మ రాజీవ్ రెడ్డి, మేడిశెట్టి శ్రీధర్, మంగోల్ చంటి, శివగారి అంజయ్య, పచ్చిమడ్ల మానస, బురగోని తిరుపతి, పచ్చిమడ్ల బాచి, భూమిగారి రాజేందర్ తదితరులు పాల్గొన్నారు

## అధికారికంగా కొండా లక్ష్మణ్‌బాపూజీ జయంతి జరపాలి

- **తెలంగాణ కోసం తుది శ్వాస వరకు పరితపించిన మహనీయుడి**

**సిద్దిపేట పవర్:**

తెలంగాణ తొలి దశ మలి దశ ఉద్యమ నాయకుడు. స్వతంత్ర ఉద్యమంలో చురుగ్గా పాల్గొన్న స్వతంత్ర సమరయోధుడు తెలంగాణ కోసం పెద్ద మొదట శాసనసభ పదవికి రాజీనామా చేసిన మహానుభావుడు శ్రీ ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ 110వ జయంతి ఘనంగా ప్రభుత్వ అధికార లాంచనాలతో జరపాలని బీసీ అధికారులను సిద్దిపేట కలెక్టరెట్ కార్యాలయంలో కలవడం జరిగింది.. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు డాక్టర్ సతీష్ జిల్లా ఉపాధ్యక్షులు జోగు బిక్షపతి సిద్దిపేట జిల్లా ప్రచార కార్యదర్శి ముదిగొండ శ్రీనివాస్ మరియు సిద్దిపేట పద్మ శాలి యువజన సంఘం అధ్యక్షులు బైరి మురళి .యువజన సంఘం ప్రధాన కార్యదర్శి క్యాతం సాగర్ యువజన సంఘం ఉపాధ్యక్షులు మెర్గు అజయ్.యువజన సంఘం ఉపాధ్యక్షులు బింగి సాయి. యువజన సంఘం కార్యవర్గ సభ్యులు కైరం కొండ బిక్షపతి కుల పెద్దలు పాల్గొన్నారు.







## కాసులాబాద్ గ్రామంలో పోలీస్ కళాబృందం "కనువిప్పు" కార్యక్రమం

**సిద్దిపేట పవర్ మిరుదొడ్డి సెప్టెంబర్24**

మిరుదొడ్డి పోలీస్ స్టేషన్ పరిధిలోని సిద్దిపేట జిల్లా పోలీస్ కమిషనర్ ఆదేశాల మేరకు"కాసులాబాద్ గ్రామంలో కనువిప్పు నిర్వహించడం జరిగింది

కనువిప్పు" అనే కార్యక్రమం ద్వారా మూఢనమ్మకాల గురించి, సామాజిక రుగ్మతల గురించి,సోషల్ మీడియా దాని ప్రభావం గురించి,మహిళల రక్షణకు ఉన్న చట్టాల గురించి, సైబర్ నేరాల గురించి ప్రజలకు అవగాహన కల్పించారు

మిరుదొడ్డి ఎస్ఐ సమత, ఈ సందర్భంగా మాట్లాడుతూ

మూఢనమ్మకాలు నమ్మవద్దని, ఎవరో దీంతో ప్రజలు ఎలాంటి భయాందోళనలకు గురికావలసిన అవసరం లేదని గ్రామంలో ఆరోగ్యం బాగోలేక అనారోగ్యంతో చనిపోయారే తప్ప మంత్రాలు తంత్రాలు మూఢనమ్మకాలు నమ్మి ఒకరినొకరు మోసం చేసుకోవద్దని సూచించారు.

ఎవరికైనా గ్రామంలో ఆరోగ్యం నలతగా ఉంటే వెంటనే ఆసుపత్రికి వెళ్లి చూపించుకోవాలని డాక్టర్ యొక్క సలహాల మేరకు మందులు వాడుకోవాలని సూచించారు.

మోటార్ సైకిల్ వాహనదారులు రోడ్డు నిబంధనలు ట్రాఫిక్ నిబంధనలు పాటించి తప్పకుండా హెల్మెట్ ధరించి వాహనాలు నడపాలని సూచించారు.

గ్రామంలో ఉన్న యువకులు ఏం చేస్తున్నారో తల్లి దండ్రులు వారిపై ఒక కన్నేసి ఉంచాలని గంజాయి ఇతర మత్తు పదార్థాల జోలికి వెళ్లకుండా చూసుకోవలసిన బాధ్యత తల్లిదండ్రులపై ఉందని సూచించారు.

గ్రామంలో ఏ సమస్య అందర్నీ కలుపుకొని మాట్లాడి సమస్యను పరిష్కరించే విధంగా కృషి చేస్తామని తెలిపారు.

క్షణికావేశంలో చేసే పొరపాట్లు మనిషి జీవితాన్ని మొత్తాన్ని మార్చేస్తాయని ఏదైనా సమస్య ఉంటే గ్రామ పెద్దలతో మాట్లాడుకుని పరిష్కరించుకోవాలని, పరిష్కారం కాని సమయంలో పోలీస్ స్టేషన్ కు రావాలని ఇరు వర్గాలను పిలిపించి కౌన్సిలింగ్ నిర్వహించడం జరుగుతుందన్నారు. మనిషి కక్షలు కారుణ్యాలతో ఏ పని చేయవద్దని ప్రశాంతంగా ఉన్నప్పుడు ఆలోచించి నిర్ణయాలు తీసుకోవాలని సూచించారు.

సామాజిక రుగ్మతల గురించి, సమాజంలో జరుగుతున్న మంచి చెడుల గురించి, మరియు బాలికల మహిళల రక్షణకు ఉన్న చట్టాల గురించి, ట్రాఫిక్ నిబంధనలు రోడ్డు నిబంధనల గురించి, ఈ మధ్యకాలంలో జరుగుతున్న సైబర్ నేరాల గురించి, తదితర అంశాల గురించి అవగాహన కల్పించారు సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలని సూచించారు, గుర్తు తెలియని వారు ఫోన్ చేస్తే లేపవద్ద మరియు వారు పంపించే లింకులు ఓపెన్ చేయవద్దని సూచించారు. మన బ్యాంకు డీటెయిల్, ఆధార్ కార్డు, పాన్ కార్డు, వివరాలు ఎవరికీ తెలుపవద్దని సూచించారు.

మూఢనమ్మకాలవలిగే కలిగే అనర్థాల గురించి కళ్లకు కట్టినట్లు ప్రత్యక్షంగా చేసి చూపించిన కళాబృందం సభ్యులు.

గ్రామంలో పోలీస్ స్టేషన్ పరిధిలో గ్రామాలలో ఎవరైనా గంజాయి అక్రమంగా కలిగి ఉన్నా, ఇతరులకు అమ్ముతున్నట్లు సమాచారం ఉంటే వెంటనే డయల్ 100, లేదా సిద్దిపేట పోలీస్ కంట్రోల్ రూమ్ నెంబర్ 8712667100 సమాచారం అందించాలని, సమాచారం అందించిన వారి పేర్లు గోప్యం ఉంచుతామని మరియు నగదు పారితోషికం ఇవ్వడం జరుగుతుందని తెలిపారు.

మంత్రాలు తంత్రాలు మూఢనమ్మకాలు,రోడ్డు ప్రమాదాలు, గంజాయి ఇతర మత్తు పదార్థాల వల్ల కలిగే అనర్థాలు, మంత్రాలు తంత్రాలు మూఢనమ్మకాలు సామాజిక రుక్మతల గురించి సిద్దిపేట పోలీస్ కళాబృందం సభ్యులు బాలు, రాజు, తిరుమల, తెలంగాణ సాంస్కృతిక సారథి బృందం సభ్యులు రవి, రవీందర్, ఎల్లయ్య, తిరుమలయ్య, బాబాయి, క్రాంతి కుమార్, దేవదాస్, బాబాయి నాటకం పాటల రూపంలో ప్రజలకు అవగాహన కల్పించారు.

ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలు ప్రజాప్రతినిధులు యువతి యువకులు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు..

## అమ్మవారి ఆశీస్సులు అందరి పై ఉండాలి

- **వంగ రాజేశ్వర్ రెడ్డి అన్నయ్య**

**నంగునూరు, సెప్టెంబర్ 24 (సిద్దిపేట పవర్)**

సిద్దిపేట జిల్లా నంగునూరు మండలంలోని శ్రీ దేవీ శరన్నవరాత్రోత్సవాలు లో భాగంగా గట్లమల్యాల, సంతోష్ నగర్, కొండంరాజుపల్లి, ఖాతా, నాగరాజుపల్లి, మగ్దూంపూర్ గ్రామాల్లో ఏర్పాటు చేసిన శ్రీదుర్గ దేవి అమ్మవార్లను దర్శించుకొని ప్రత్యేక పూజలు చేశారు. గ్రామంలోని యువత సాదరంగా ఆహ్వానించగా మాణిక్యాలతో మహిళలు హారతి ఇవ్వగా గ్రామ ప్రజలు డబ్బు చప్పులతో ఘనంగా స్వాగతం పలికారు. ఈ సందర్భంగా వంగ రాజేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ శ్రీ దేవి శరన్నవరాత్రోత్సవాలల్లో భాగంగా నన్ను మీ గ్రామానికి ఆహ్వానించడం చాలా సంతోషంగా ఉంది. దుర్గ దేవి ఆశీస్సులతో మీరు ఎల్లప్పుడూ సుఖ సంతోషాలతో ఆయురారోగ్యాలతో ఉండాలని మనసారా కోరుకుంటున్నాను అన్నారు అలాగే ఆహ్వానించినందుకు ధన్యవాదాలు తెలిపారు.





## సీజీవో టవర్ లో మహిళల క్యాన్సర్ వ్యాధి నిర్ధారణ శిభిరం

- **స్వస్త్ నారీ –సశక్త్ పరివార్ అభియాన్**

**సికింద్రాబాద్, సెప్టెంబర్ 24 ( సిద్దిపేట పవర్ ):**

కవాడిగూడలోని సీజీఓ టవర్స్‌లోని సీజీహెచ్‌ఎస్ ఆరోగ్య సంరక్షణ కేంద్రంలో సీనియర్ సీఎంఓ ఆధ్వర్యంలో క్యాన్సర్ వ్యాధి నిర్ధారణ పరీక్ష శిభిరాన్ని నిర్వహించారు. ఉచిత ఆరోగ్య పరీక్షలతో పాటు రొమ్ము గర్భాశయ క్యాన్సర్లపై కౌన్సెలింగ్ కూడా ఇచ్చారు. ఈ సందర్భంగా డాక్టర్ జ్యోతి జొన్నాదుల మాట్లాడుతూ.. "క్యాన్సర్ చికిత్సను సమర్థవంతంగా అందించాలంటే ముందస్తుగా దానిని గుర్తించటం చాలా కీలకం. ఇలాంటి శిబిరాలు.. నివారణ సంరక్షణను అందించడమే కాకుండా క్రమం తప్పకుండా ఆరోగ్య పరీక్షలు చేసుకోవటానికి ఉన్న ప్రాముఖ్యతపై అవగాహన పెంచుతాయి" అని అన్నారు. ఈ కార్యక్రమానికి హాజరైన పీఐబీ అదనపు డైరెక్టర్ జనరల్ శ్రుతి పాటిల్ కేంద్ర ప్రభుత్వం చేపడుతోన్న 'స్వచ్ఛోత్సవ్' అనే మరో ముఖ్యమైన కార్యక్రమం గురించి మాట్లాడారు. మంచి ఆరోగ్యం మంచి పర్యావరణానికి మధ్యనున్న అంతర్లీన సంబంధాన్ని చెప్పారు. 'పునర్వినియోగం పునరుత్పత్తి తగ్గించటం( రీయూజ్ రీసైకిల్ రెడ్యూస్) ' అనే మంత్రాన్ని అందరూ పాటించాలని ఆమె కోరారు. ప్లాస్టిక్ వాడకాన్ని తగ్గించటాన్ని ప్రోత్సహించేలా కార్యక్రమంలో పాల్గొన్న వారికి జనపనార సంచులను పంపిణీ చేశారు.బేగంపేటలోని సీజీహెచ్ఎస్ ఆరోగ్య సంరక్షణ కేంద్రం 4.. మహిళల కోసం కాలేయ వ్యాధుల పరీక్ష శిబిరాన్ని నిర్వహించింది. నివారణ, ముందస్తు వ్యాధి గుర్తింపు అనే లక్ష్యాలతో చేపట్టిన ఈ ఆరోగ్య పరీక్షల్లో దాదాపు 100 మంది పాల్గొన్నారు. దీనితో పాటు ఆయుష్ వైద్యుల సహకారంతో సీజీహెచ్ఎస్ హైదరాబాద్ అదనపు డైరెక్టర్ డాక్టర్ రోహిణి ప్రతాబన్ మార్గదర్శకత్వంలో ఔషధ మొక్కల ప్రయోజనాలపై అవగాహన కల్పించటంతో పాటు వాటి పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించారు.

## అమ్మవారి దయతో అందరూ సుభిక్షంగా ఉండాలి

- **భక్తులకు అన్నపూర్ణ దేవిగా దర్శనం**
- **ఆలయ కమిటీ అధ్యక్షులు ఆంజనేయులు గుప్త**

**చేర్యాల, సెప్టెంబర్ 24 (సిద్దిపేట పవర్)**

అమ్మవారు అందరినీ చల్లగా చూడాలని, ప్రతి ఒక్కరూ సుఖ సంతోషాలతో, ఆయురారోగ్యాలతో సుభిక్షంగా ఉండాలని అయ్యప్ప స్వామి ఆలయ కమిటీ అధ్యక్షులు తాటిపెల్లి ఆంజనేయులు గుప్త దుర్గామాత అమ్మవారిని కోరుకున్నట్లు తెలిపారు. చేర్యాల అయ్యప్ప స్వామి ఆలయంలోని ఆలయ కమిటీ ఆధ్వర్యంలో ప్రతిష్ఠించిన దుర్గామాత అమ్మవారి నవరాత్రులలో భాగంగా మూడవ రోజు భక్తులకు అన్నపూర్ణ దేవి అవతారంలో దర్శనమిచ్చారు. పూజలో పాల్గొన్న భక్తులు అమ్మవారి ఉత్సవ విగ్రహానికి పంచామృతభిషేకలు నిర్వహించారు. అమ్మవారికి అలంకరణ కోసం మహిళలు గాజులను దండలుగా చేశారు. గాజుల అలంకరణలో ఉన్న అమ్మవారిని దర్శించుకునేందుకు వచ్చిన మహిళ భక్తులు పసుపు, కుంకుమ గాజులు సమర్పించి పూజించేందుకు పెద్ద సంఖ్యలో తరలివచ్చారు. ప్రతి రోజు ఉదయం, సాయంత్రం భక్తులు దంపతులతో పూజ కార్యక్రమాలు అత్యంత ఘనంగా నిర్వహిస్తున్నారు. బుధవారం మహిళలు, భక్తులు అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేపట్టి మొక్కులు చెల్లించుకున్నారు. వచ్చిన భక్తులకు శబరి గిరీశ సేవ సమితి సభ్యులు తీర్థప్రసాదాలు అందజేశారు.




## వర్గల్ శ్రీ విద్యాదరి సర్వసతి అమ్మవారి ని దర్శించుకున్న ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత

సిద్దిపేట పవర్ గజ్వెల్ నియోజకవర్గం ప్రతినిధి: దేవి నవరాత్రుల్లో భాగంగా వర్గల్ శ్రీ విద్యాధరీ సరస్వతి అమ్మవారిని జాగృతి అధ్యక్షురాలు ఎమ్మెల్సీ కవిత కల్వకుంట్ల కవిత దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆమె తో పాటుగా కొట్టాల యాదగిరి కార్యకర్తలు తదితరులు ఉన్నారు.



## జగదేవపూర్ పట్టణ యూత్ నూతన అధ్యక్షులు గా పనుగట్ల గణేష్ గౌడ్ ఎన్నిక

గజ్వేల్ బీఆర్ యస్ పార్టీ ఇంచార్జి ప్రతాప్ రెడ్డి ఉమ్మడి మెదక్ ఎమ్మెల్సీ యాదవ రెడ్డి జగదేవపూర్ మండల యువ నాయకుడు పనుగట్ల గణేష్ ని యూత్ అధ్యక్షుడీగా నియమించడం జరిగింది. పనుగట్ల గణేష్ మాట్లాడుతూ, నాపై నమ్మకం ఉంచి ఈ అవకాశం ఇచ్చిన బిఆర్ఎస్ పార్టీకి, పార్టీ బలోపేతానికి కృషి చేస్తానని స్థానిక సంస్థ ఎన్నికల్లో విజయమే ఆశయంగా పనిచేస్తానని తెలిపారు.ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు శ్రీనివాస్ గౌడ్ తాజా మాజీ మండల పరిషత్ అధ్యక్షుడు మెరుగు బాలేశం గౌడ్, గ్రామ శాఖ అధ్యక్షుడు బుద్ధ నాగరాజు మహిళా విభాగం మండల అధ్యక్షురాలు కొత్త కవితా శ్రీనివాస్ రెడ్డి, కో ఆప్షన్ ఇక్బాల్, తాజా మాజీ వార్డ్ మెంబర్లు మచ్చ గణేష్ ఫాతిమా అలీమ్, కొంపెల్లి మహేష్, గ్రామ శాఖ ఉపాధ్యక్షుడు గడ్డం కనకయ్య, జహంగీర్ భాయ్ ఇస్మాయిల్ యూత్ నాయకులు బత్తిని శీను, ప్రశాంత్, బచ్చలి భాస్కర్, భాస్కర్, వంశీ,దప్పు సాయి, బాలకృష్ణ, నాగరాజు అరుణ్ శ్రీకాంత్, ప్రశాంత్, సాయి పులి శివ తదితరులు పాల్గొన్నారు.



## టిఎన్జీఓఎస్ ఆధ్వర్యంలో ఘనంగా బతుకమ్మ సంబరాలు

**సిద్దిపేట సెప్టెంబర్24**

తెలంగాణ సంస్కృతి సాంప్రదాయాల్లో భాగంగా సిద్దిపేట టిఎన్జీఓఎస్ ఆధ్వర్యంలో ఘనంగా బతుకమ్మ సంబరాలను బుధవారం సిద్దిపేట టిఎన్జీఓఎస్ భవన్ లో నిర్వహించారు..ఈ సందర్భంగా టిఎన్జీఓఎస్ జిల్లా అధ్యక్షుడు గ్యాదరి పరమేశ్వర్ మాట్లాడుతూ పువ్వులను పూజించే సంస్కృతి సాంప్రదాయం అది తెలంగాణకే సొంతమని.. తెలంగాణ లో బతుకమ్మ పండుగ సంప్రదాయం అని అన్నారు. ఈ బతుకమ్మ వేడుకల్లో పాల్గొన్నా ఉద్యోగుల కు బతుకమ్మ దసరా శుభాకాంక్షలు తెలిపారు.అనంతరం వివిధ రకాల పూలతో బతుకమ్మను అలంకరించి ఆటపాటలతో బతుకమ్మను గంగమ్మ ఒడికి చేర్చారు. ఈ కార్యక్రమంలో కోమాడ్ల విక్రమ్ రెడ్డి, సురేందర్,సుమన్, మహిళా ఉద్యోగులు పెద్ద ఎత్తున హాజరయ్యారు..





## గజ్వెల్ పట్టణం లో యూత్ జోన్ మేన్స్ ఫ్యాషన్ వేర్ స్పోర్ట్స్ వేర్ బట్టల షాప్ ప్రారంభించిన బిగ్ బాస్ సోహెల్ రయాన్

- **ముఖ్యతిధిగా బిగ్ బాస్ సోహెల్ రయాన్**

**సిద్దిపేట పవర్ గజ్వెల్ ప్రతినిధి :**

గజ్వెల్ పట్టణం లోని సంగపూర్ రోడ్డు సంతోషి మాత టెంపుల్ ఎదురుగా ప్రోపరేటర్ షాదుల్ షేక్ ఆధ్వర్యంలో బట్టల షాప్ ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యతిధిగా బిగ్ భాస్ షాహెల్ రైన్ హాజరై అయన చేతుల మీదుగా ప్రారంభించారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ గజ్వెల్ పట్టణం లో యూత్ జోన్ మేన్స్ ఫ్యాషన్ వేర్ స్పోర్ట్స్ వేర్ షాప్ లో షాపులో గజ్వెల్ పరిసర ప్రజలు తప్పకుండ యూత్ జోన్ షాప్ లో నే బట్టలు కొనాలని అన్నారు. యూత్ జోన్ లో మన్నింక మైన ధరలకు అందుబాటు లో ఉన్నా ధరలకు దొరుకుతూయని అన్నారు. తాను బిగ్ బాస్ లో కూడా గజ్వెల్ యూత్ జోన్ బట్టలు మాత్రమే వాడుతానని అన్నారు. వ్యాపార రంగంలో మరింత అభివృద్ధి చెందాలని తెలిపారు. ఈ కార్యక్రమం లో షేక్ యున్సీ షేక్ రాఫీ యం డీ నజీమ్ సోయబ్ ప్రశాంత్ శ్రీకాంత్ నరేష్ తదితరులు పాల్గొన్నారు.

